







# గుంటూరు వార్త



# ఘనంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుంటూరు వెస్ట్, జనవరి 26,ప్రభాతవార్త:** గుంటూరు లో 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేశ స్వాతంత్రం కోసం ఎనలేని త్యాగాలు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ గారికి, అమరవీరులైన అనేకమంది మహనీయులకు ఈ సందర్భంగా నా వినమ్ర జోహార్లు. మన గుంటూరు జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపూర్వ త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవి. వారికి ఈ శుభదినాన ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఎందరో మహనీయులు, మేధావుల కృషి ఫలితంగా భారత రాజ్యాంగం రూపుదిద్దుకొని, 1950 జనవరి 26వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. ఈ శుభదినమున మన దేశం





ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా అవతరించింది. భారత రాజ్యాంగ రూపకర్త డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని స్మరించుకొని నివాళులర్పించడం మనందరి కర్తవ్యం. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వనరుల సమర్థ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ వంటి పది ముఖ్య సూత్రాలను దృష్టిలో ఉంచుకొని, రాబోయే ఐదు సంవత్సరాలలో 15 శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటుతో జిల్లాలో సమ్మిళిత అభివృద్ధిని సాధించేందుకు ప్రణాళిక ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణాలు, గ్రామాలను వ్యర్థ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నాము. గుంటూరు జిల్లాను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన జిల్లాగా మార్చేందుకు నిరంతరం కృషి జరుగుతోంది. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీ ముందుంచడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. అందులో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా జూన్ 15 నుంచి ఇప్పటి వరకు 42,575 ఫిర్యాదులు స్వీకరించగా 39,742 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి. అంతేకాకుండా రెవిన్యూ క్లినిక్ అనే కొత్త ఒరవడిని తీసుకువచ్చి భూ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు వీలైనంత వేగంగా పరిష్కరించుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు మరియు తహశీల్దార్లు పని చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ద్వారా "అన్నదాత సుఖీభవ మరియు పి.ఎం. కిసాన్ పథకాల క్రింద 10,63,629 మంది రైతులకు రూ.140.24 కోట్ల పెట్టుబడి సాయం అందించబడినది. రైతు సేవ కేంద్రాల ద్వారా 48,289 మెట్రిక్ టన్నుల ఎరువులు విద్యాశాఖ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరియు మెగా ద్వారా 1143 మంది ఉపాధ్యాయ నియామకాలు జరిగినవి. పీఎం పథకం ద్వారా 976 పాఠశాలలకు గాను 12 విభాగాలలో 115 సబ్‌కాంపొనెంట్ల ద్వారా వివిధ రకాల మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 168.89 కోట్లు రూపాయలు ఆమోదం ఇవ్వడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 క్రింద ఈ జిల్లాలో 4,307 ఇళ్లు లేని కుటుంబాలను గుర్తించి, వాటిలో 1,898 ఇళ్లు మంజూరు చేసి, ప్రతి ఇంటికి రూ.2.50 లక్షలు కేటాయించడం జరిగిన "స్త్రీ శక్తి" పథకం ద్వారా 18.01.2026 నాటికి 291 బస్సులలో సుమారు 1.56 కోట్ల మహిళా ప్రయాణీకులు ఉచిత రవాణా పొందగా, రూ.51.45 కోట్లు ప్రభుత్వ రాయితీగా చెల్లించబడినది. సర్వే శాఖ ద్వారా గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 86 గ్రామాలలో రీసర్వే పూర్తిచేయడం జరిగినది. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,234.73 కోట్లు ఆదాయం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మార్గనిర్దేశం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రజాప్రతినిధులు, న్యాయసేవలందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారికి, జిల్లా అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మరొక్కసారి గుంటూరు జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న అధికారులు మరియు సిబ్బంది.




















## ఐజీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు క్రైమ్, జనవరి26,ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఐజీ పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంచి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ భద్రత, ప్రజా సేవలో పోలీస్ సిబ్బంది చూపిస్తున్న కృషి ప్రశంసనీయమని, అందరూ అదే ఉత్సాహంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజీ మేనేజర్ హిమంత్ రావు, లైజనింగ్ ఆఫీసర్ సీఐ వినోద్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, పోలీస్ స్టాఫ్ ఐజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.









## కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు కార్పొరేషన్,జనవరి26,(ప్రభాతవార్త):** ప్రపంచంలోనే భారతదేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన నాయకుల స్ఫూర్తితో గుంటూరు నగరాభివృద్ధికి.. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పించేందుకు కృషి చేస్తామని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ తెలిపారు. భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహాయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ లు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్లతో కలిసి కమిషనర్ కే మయూర్ అశోక్ ఘనంగా నిర్వహించారు. తొలుత కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు అత్యుత్తమ సేవాల అందించిన పలువురు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం మేయర్ రవీంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జిన్నా టవర్ సెంటర్ లోని జాతీయ జెండా ఆవిష్కరించారు. అలానే హిమని సెంటర్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, కార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత దేశానికి 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర వచ్చినా రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమలలోకి వచ్చి గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, వారు చేసిన త్యాగాల స్ఫూర్తితో గుంటూరు నగర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా 2047 నాటికి రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కు తగిన విధంగా నగర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం మనందరం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం నాటి త్యాగదనులకు సే అని తెలిపారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా జీవించేందుకు తగిన వాతావరణం అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంటి తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, కార్పొరేషన్ విభాగాలకు చెందిన అధిపతులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.







## ఆసక్తికరంగా మట్టిలో మల్లయుద్ధం పోటీలు

### -ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, జనవరి 26, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ సహకారంతో పల్నాడు జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ నిర్వహించు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి మట్టిలో మల్లయుద్ధం పోటీలు చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రెండో



రోజు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పి మావో శ్రీనివాసరావు పహిల్వాన్ మరియు కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. మట్టిలో మల్లయుద్ధ పోటీలు ప్రారంభించారు రాజుల పరిపాలన కాలంలో మల్లయుద్ధం అనేది చాలా ప్రత్యేకమైన క్రీడ అని అన్నారు. మట్టిలో మల్లయుద్ధం మరి ఆంధ్రప్రదేశ్ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ చిలకలూరిపేట ఈ క్రీడని మరలా వెలుగులోకి తీసుకురావాలని, దీనివల్ల యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం మరి క్రీడను ప్రోత్సహిస్తూ వారి దీనికోసం ఎంతో వ్యయ ప్రయాసలను భరిస్తూ ఈ చిలకలూరిపేటలో మావో శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. చిలకలూరిపేటలో సాప వీర రాఘవులు మిత్రబృందంతో కత్తి సాము, కర్ర సాము లాంటి క్రీడల్ని కొన్ని సందర్భాల్లో ప్రదర్శిస్తూ ప్రజలు అవి మర్చిపోకుండా గుర్తు చేస్తూ ఉంటారన్నారు. వాటితో పాటు ఈరోజు మల్లయుద్ధాన్ని కూడా పునరుజ్జీవింప చేయాలనే ప్రయత్నాన్ని అభినందిస్తున్నానన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి ఇక్కడికి విచ్చేసిన స్త్రీ, పురుష క్రీడాకారులందరికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. నిర్వాహకులు మావో శ్రీను పహిల్వాన్, పేరుబోయిన వెంకటేశ్వర్లు పహిల్వాన్ అలాగే ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల సంతోష్ పహిల్వాన్, ఆర్జా పాండురంగారావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అనంతరం పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విజేతలకు బంగారు, వెండి,రజిత పథకాలతో పాటు ఆంధ్రకేసరి గదను కూడా విజేతకు మర్రి రాజశేఖర్ అందించారు.రావు సుబ్రమణ్యం పూసా సుబ్బారావు , సయ్యద్ హిదాయితుల్లా , సాప ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు .

## తిరునాళ్ల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా జరగాలి: బ్రహ్మారెడ్డి



మాచర్ల, జనవరి 26 ప్రభాతవార్త: రెంటచింతల పరిధిలో తిరునాళ్ల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా జరిపించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఫిబ్రవరి 2న స్థానిక కానుకమాత 176వ మహోత్సవాల్లో భాగంగా ఎస్టీ హైస్కూల్ క్రీడా మైదానంలో జాతీయ ఎడన్ల పందేల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'నాళం మట్టపల్లి సేవలు గర్వకారణం'



మాచర్ల, జనవరి 26 ప్రభాతవార్త: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, పల్నాటి గాంధీ, వితరణశీలి, స్వర్గీయ నాళం మట్టపల్లి సేవలు ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం స్థానికె రామాలయం వీధిలో జరిగిన మట్టపల్లి 65వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహాత్మాగాంధీ, నాళం, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎందరికో విద్యాదానం చేసి విద్యావేత్తగా, సామాజికవేత్తగా కీర్తిని గడించారని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం పెద్దలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ నాయకులు, కార్యకర్తలకు వర్క్‌షాప్

మాచర్ల, జనవరి 26 ప్రభాతవార్త: స్థానిక మానుకొండ కల్యాణ మండపంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు పట్టణ టీడీపీ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో నిర్వహించే వర్క్ షాపును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఇందులో పాల్గొని అమూల్యమైన సలహాలు, సూచనలు, సమాచారాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

## రూరల్ సీఐ నఫీజ్‌బాషాకు ప్రశంసాపత్రం



మాచర్ల, జనవరి 26 ప్రభాతవార్త: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టరు, ఎస్పీ చేతుల మీదుగా మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాషా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సీఐ చేస్తున్న కృషికి గాను ఈ అవార్డు అందుకున్నారు. గత సంవత్సరం కూడా రాష్ట్రాయి సేవా పథకం సీఐ అందుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు సీఐను అభినందించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



గురజాల, జనవరి 26 ప్రభాతవార్త : మండల పరిధిలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో మురళీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ దుర్గేష్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ జగదీష్, పట్టణ





పోలీస్‌స్టేషన్లో ఎస్‌హెచ్‌వో భాస్కర్, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ శివన్నారాయణలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బడేజాని, వైస్ చైర్మన్ మన్యం ప్రసాద్, కౌన్సిలర్లు బొల్లయ్య, చాగంటి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఆర్యవైశ్య సంఘం, టీడీపీ ఆధ్వర్యాన జాతీయ జెండాను ఎగురవేసి మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల పిచ్చయ్యగుప్తా, బొల్లయ్య, అడపా శ్రీనివాసరావు, శరమాల హనుమంతురావు, చీతిరాల సుబ్బారావు, అక్కేశ్వరరావు, ప్రభాకరరావు, పంతంగి నాగేశ్వరరావు, ఫణికుమార్, కూటమి నేతలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి తహశీల్దారు రాజశేఖర్‌నాయక్‌కు ప్రశంసాపత్రం

వెల్దుర్తి, జనవరి 26 ప్రభాతవార్త: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వెల్దుర్తి మండల తహశీల్దారు రాజశేఖర్‌నాయక్ జిల్లాస్థాయి ప్రశంసాపత్రం అందుకున్నారు. పల్నాడు జిలాన్ల కేంద్రమైన నరసరావుపేటలో జరిగిన అధికారిక వేడుకల్లో కలెక్టరు కృతికశుక్ల చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. రెవెన్యూ విభాగంలో ఆయన కనబరుస్తున్న ఉత్తమ పనితీరు, ప్రజాసమస్యల పరిష్కారంలో చూపిస్తున్న చొరవను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు రాజశేఖర్‌నాయక్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నందుకు ఈ గుర్తింపు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించిన ఉన్నతాధికారులకు, రెవెన్యూ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తహశీల్దారుకు ప్రశంసాపత్రం లభించడం పట్ల మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.







జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా చేతులమీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకుంటున్న సత్తెనపల్లి డిప్యూటీ తహశీల్దార్ ఎన్.రవికుమార్, మండల డిప్యూటీ సర్వేయర్ టి.విజయకుమార్, ఆఫీస్ సబార్డినేట్ మొగల్ హుస్సేన్ సాహెబ్ తదితరులు (సత్తెనపల్లి-ప్రభాతవార్త)



రిపబ్లిక్ డే వేడుకల్లో రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిప్రశంసా పత్రాన్ని అందుకున్న సత్తెనపల్లి ఎక్సైజ్ సీఐ పి విజయ్ కుమార్ .



సత్తెనపల్లి ఎమ్పీడిఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి

# పల్నాడు జిల్లా వార్త





గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా చేతుల మీదుగా పురస్కారం అందుకున్న చిలకలూరిపేట మునిసిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు (చిలకలూరిపేట-ప్రభాతవార్త)

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**బిజెపి ఆధ్వర్యంలో..** చిలకలూరిపేట, జనవరి 26, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం చిలకలూరిపేట పట్టణం బిజెపి కార్యాలయం ఎన్నార్టీ సెంటర్ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహం వద్ద 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.





చిలకలూరిపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులకు నియోజకవర్గ ప్రజలకు మరియు కార్యకర్తలకు అభిమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పల్నాడు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మల్లెల సేవ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కోటా పవన్ కుమార్ గాంధీ, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ వంశీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, పట్టణ మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ, బీజేవైఎం నాయకులు తెల్లబాటి మనోహర్పట్టణ కార్యదర్శి గుమ్మ బాలకృష్ణ, రాయుడు, బిజెపి సీనియర్ నాయకులు ఉప్పాల భాస్కరరావు కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

**చిలకలూరిపేట 108 ఇఎంటి శోభన్ బాబుకు ఉత్తమ ప్రశంసా పత్రం**

చిలకలూరిపేట, జనవరి 26, ప్రభాతవార్త: నరసరావుపేటలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో విశిష్ట సేవలు అందించిన చిలకలూరిపేట 108 ఇఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) శోభన్ బాబు జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం సోమవారం జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ముఖ్య అతిథిగా పాల్గొని శోభన్ బాబుకు ఈ అవార్డును అందజేశారు. శోభన్ బాబుకు ఉత్తమ ప్రశంసా పత్రం లభించడం పట్ల చిలకలూరిపేట 108 సిబ్బంది మరియు స్థానిక వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

**చైతన్య ఎలీట్‌లో ...** స్థానిక గాంధీపేట లోని చైతన్య ఎలీట్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జవేరా బీఈడీ కాలేజీ డైరెక్టర్ తోటకూర వెంకటనారాయణ త్రివర్ణ పతాకావిష్కరణ చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. పాఠశాలలో డిజిటల్ విద్య అమలు చేయడం పై







విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్య అతిథి తోటకూర వెంకటనారాయణ గారు ,పాఠశాల డైరెక్టర్ ఈ.వి.గిరీష్ బాబు, ప్రిన్సిపల్ డి.వి. లక్ష్మి, ఏ.ఓ.రామకృష్ణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఏఎంజీలో...** ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ స్కూలు, కళాశాలల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఏ ఎం జి ఇండియా ఇంటర్నేషనల్ బోర్డు మెంబర్ అయిన డిబీ. మోజేష్ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. ఎఏం జి ఇండియా ఇంటర్నేషనల్ బోర్డు మెంబర్ శి. సాంబయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎఎంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.అరుణ్ కుమార్ కంటి మహంతి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ఎస్ సత్య దీప్తి, బోర్డు మెంబర్, పి శామ్యూల్ రాజా , పధానోపాధ్యాయులు కృపానందం , ఏ ఎం జి డిఐటిసి ప్రిన్సిపాల్, ఎఏం జి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ సత్తివేదం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్, పీటర్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

**సచివాలయం ఆధ్వర్యంలో...** చిలకలూరిపేట పట్టణంలో సచివాలయం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా, జాతీయ జెండా ఎగుర వేసి, నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసి, 1950 జనవరి 26 నుండి అతి పెద్ద రాజ్యాంగం అమలుచేసే విధంగ, అందరికీ సమాన హక్కులు లభిస్తాయని, మన రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.ఎన్డీయే కూటమి నాయకులు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి. మాజీ పట్టణ అధ్యక్షులు పోత్తూరి బ్రహ్మానందం .నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివ కోటిరెడ్డి .టిడిపి వార్డు ప్రెసిడెంట్ ఉప్పలపాటి సురేష్.వార్డు టిడిపి సెక్రెటరీ సుభాని .మాజీ కౌన్సిలర్ ఏలూరి తిరుపతయ్య . సచివాలయ సిబ్బంది, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి గవర్నమెంట్ స్కూలులో విద్యార్థులకు బిస్కెట్స్ పంపిణీ చేశారు.





**వేద స్కూల్లో .** స్థానిక చిలకలూరిపేట వేద స్కూల్లో చిన్నారులు ప్రదర్శించిన జాతీయ నాయకులు వేషధారణలు, ఉపన్యాసములు అందరినీ అలరించారు , ఎన్ సి సి విద్యార్థులు చేసిన కవాతులు, విన్యాసాలు చేశారు. పాఠశాల డైరెక్టర్ గిరి పెర్సీస్వరూప, పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి శామ్యూల్ , పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ , ప్రిన్సిపాల్ డేనియల్ ప్రసంగించారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఉపశాఖ ఆధిపతులు శ్రీలక్ష్మి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**టీడీపీ కార్యాలయంలో ...** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర పార్టీ మహిళా నాయకురాలు మిరియాల రత్న కుమారి, జరీనా సుల్తానా, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి అమర రమాదేవి, పోపూరి లక్ష్మీ , మురకొండ మల్లి బాబు, క్లస్టర్ ఇంచార్జీలు ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, మస్తాన్ వలి, కొండా వీరయ్య, వడితే అంజి నాయక్, కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, జంగా సుజాత, కొత్త కుమారి, కంచర్ల కరుణ, కూనల ప్రమీల, నసీమ, పార్వతీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరకుమారి, పార్టీ నాయకులు తుబాటి శ్రీహరి, షేక్ అజారుద్దీన్,గట్టుపల్లి మాణిక్యరావు , బాలాజీ సింగ్, అబ్దుల్లా , మజారుద్దీన్ కార్యకర్తలుపాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ పతాకం

### దేశ భవిష్యత్ కొరకు యువత సహకరించాలి : తహశీల్దార్

యడ్లపాడు, జనవరి 26, ప్రభాతవార్త : దేశ భవిష్యత్ కొరకు యువత సహకరించాలని, వారిపైనే భవిష్యత్ అధారపడి ఉన్నదని తహశీల్దార్ విజయశ్రీ అన్నారు. స్ధానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 77వ రిపబ్లిక్ దే పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని అవిష్కరించి,











అనంతర ం ప్రసంగించారు. అమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటి మహనీయుల త్యాగాలను గుర్తుంచుకొని తమవంతు సహాయ సహకారాలను ప్రభుత్వాలకు అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్, ఎంపీడీవో వి హేమలతాదేవి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ గావించారు. తదుపరి నాటి స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను వివరించారు. నేటితరం నాటి సమర యోధుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని, వారి అడుగు జాడలలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ధానిక పోలీస్ స్టేషన్ అవరణలో ఎస్సై టి శివరామకృష్ణ జాతీయ పతాకావిష్కరణ గావించి అనంతరం నాటి స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను జ్ఞప్తికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో స్ధానిక స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మహనీయుల త్యాగాలను మరువ కూడదు : ఎమ్ సత్యనారాయణ.**

భారతదేశ రాజ్యంగ విశిష్టతను, మహనీయుల కృషిని, భారతదేశ పౌరులంగా ముఖ్యంగా అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్ధి



బృంధం గుర్తుచేసుకుంటూ వారిదారిలోనే నడిచి దేశ పురోగాభివృద్ధికి తోడ్పడాలని అకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొని పతాకావిష్కరణ గావించి అనంతరం జరిగినమావేశంలో ప్రసంగించారు. మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగా కళాశాల జాతీయ సేవాసమితి మరియు పిడి సంయుక్తంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించారు. నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ జండా వందన కార్యక్రమము నిర్వహించినారు. వందేమాతరం గీతం150స"ల ప్రాముఖ్యతను మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనలు 25 భాగాలు 448 ఆర్టికల్స్ 12 షెడ్యూల్స్ తో కూడిన రాజ్యాంగా రచన ప్రాముఖ్యతను విసిదీకరించటం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఎన్. సువర్ణ కుమారి ఉప అధ్యక్షుడు వై. ప్రసాదరావు, ఎన్.శ్యాం ప్రణీత్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు, పిల్లలు మరియు గ్రామ వృద్ధులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ బహుమతులు మరియు బిస్కెట్స్ ఇవ్వటం జరిగినది. ..మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలవద్ద జాతీయ పతాకాలను ఎగురవేసారు. గ్రామ గ్రామాన జాతీయ పతాకం రెపరెపలాడింది.

## నేతాజీపై విద్యాలయాల్లో 50 ప్రసంగాలు



చిలకలూరిపేట, జనవరి 26, ప్రభాతవార్త: రోటరీ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ రామప్రసాద్ ఆదేశాల మేరకు "స్వాతంత్ర సాధనలో నేతాజీ సుభాష్ చంద్రబోస్" పోరాటాన్ని గురించి 50 విద్యాలయాలలో 50 ప్రసంగాలు నిర్వహించాలని రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నిర్ణయించింది. ఈ నేపథ్యంలో చిలకలూరిపేట రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ,మండి రంగనాయకులు కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోటకూర వెంకటనారాయణ తమ తొలి ప్రసంగాన్ని చైతన్య ఎపిక్స్ విద్యాలయంలో రెండో ప్రసంగాన్ని మాస్టర్ మైండ్స్ విద్యాలయంలో మంగళవారం నిర్వహించారు. .స్వాతంత్ర సాధనలో యోధుల పోరాటాన్ని గూర్చి ఆయన సవివరంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యాలయాల యాజమాన్యాలు ఈదర గిరీష్ బాబు, డైరెక్టర్ తమీం, ప్రిన్సిపాల్స్ ,రోటరీ క్లబ్ సభ్యులు కరణం వెంకట శివ, పరాంకుశం శ్రీనివాసరావు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన తహశీల్దార్ చక్రవర్తి (సత్తెనపల్లి-ప్రభాతవార్త)

## గురుకుల పాఠశాల, కేంద్రీయ విద్యాలయాల్లో వానరమూకల స్వైరవిహారం



సత్తెనపల్లి, జనవరి 26, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలంలోని రామకృష్ణపురం పరిధిలో ఉన్న గురుకుల పాఠశాల, కేంద్రీయ విద్యాలయాల్లో కోతులు విచ్చలవిడిగా తిరుగుతూ అలజడి సృష్టిస్తున్నాయి. గడిచిన కొద్దిరోజులుగా కోతుల గుంపులు పాఠశాల ఆవరణలో తిష్టవేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గదుల్లోకి ప్రవేశించి తినుబండారాలను ఎత్తుకెళ్లడమే కాకుండా, పిల్లలపై దాడికి యత్నిస్తున్నాయని వాపోతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



సత్తెనపల్లి, జనవరి 26, ప్రభాతవార్త: పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జ్ఞానరాజ్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త లక్ష్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు నాయకులు షేక్ అజీమ్, చాంద్ బాషా,కోట ఆనంద్, శంకర్ ,జెట్టి శేఖర్,జువ్వజీ రామ్మోహన్ రావు ,కొత్త లక్ష్మయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ పద్మారావు , కొరబంద ఆంథోని , కోటపాటి సాంబశివరావు ,సిద్దల మోహన్ రావు, గుజ్జర్లపూడి అబ్రహం ,జిల్లెల్ల పాల్ రాజు పాల్గొన్నారు

**వైకాపా ఆధ్వర్యంలో..** సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజా చైతన్య భారతి సేవా సంస్థ డి. జానకి రామయ్య ఆధ్వర్యంలో సత్తెనపల్లి సబ్ జైలు వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వేడుకలను జరిపారు. వైస్ చైర్మన్ పి ఆంజనేయులు. కోశాధికారి మల్లేశ్వరావు సెక్రటరీ కె ప్రేమ్ కుమార్ నాసరయ్య ఇ. ప్రసాద్ డి. రామకోటయ్య కె భుజం గారావు సుబ్బారావు చేపూరి వెంకటేశ్వర్లు ఎ రవి పాల్గొన్నారు .





## ఉత్తమ దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారిగా అప్పలాచార్యులు



రేపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:దేవాలయాలలో భక్తులకు అవసరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఇసుకపల్లి గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణాధికారి దీవి అప్పలాచార్యులు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అప్పలాచార్యులకు ఇసుకపల్లి గ్రూపు దేవాలయాల ఉద్యోగులు, భక్తులు అభినందనలు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



## రేపల్లె ఆర్డీవో రామలక్ష్మికు ఉత్తమ అధికారి అవార్డు

**రేపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:** రేపల్లె రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల విధులు, సమర్థవంతమైన పరిపాలనలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావానికి గుర్తింపుగా ఆర్డీవో ఎన్. రామలక్ష్మికి ఉత్తమ అధికారి అవార్డు లభించింది. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన బాపట్లలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ భావన చేతుల మీదుగా ఆర్డీవో రామలక్ష్మి ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఇతర అధికారులకు ఆదర్శవంతంగా నిలిచారంటూ రేపల్లె ఆర్డీవో రామలక్ష్మిని అభినందించారు. ఆర్డీఓ రామలక్ష్మి మాట్లాడుతూ తనకు అవార్డు లభించడంతో మరింత బాధ్యత పెరిగిందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. రేపల్లె ఆర్డీవోకు అవార్డు లభించడం పట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.



# రేపల్లెలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**రేపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ సభ 1949 సంవత్సరం నవంబరు నెల 26వ తేదీ భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా 1950 సంవత్సరం జనవరి 26వ తేదీ నుంచి అమలులోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎన్. రామలక్ష్మి చెప్పారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట 77వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. త్రివర్ణ పతాకాన్ని ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామలక్ష్మి





మాట్లాడుతూ భారత ప్రభుత్వ చట్టానికి(1935) బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం విశేషమన్నారు. రాజ్యాంగం అమలులోకి రావడం వలన భారత దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్రంగా మారిన చారిత్రాత్మక రోజుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం అభినందనీయమని ఆమె వెల్లడించారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలకు, ప్రభుత్వ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆర్డీవో రామలక్ష్మి రిపబ్లిక్‌డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనగణమణ జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో..**

రేపల్లె పట్టణ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు రేపల్లె టౌన్ సి.ఐ మల్లికార్జునరావు పూలమాలలు వేసి గౌరవ వందనం చేశారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడు గర్వించదగిన గణతంత్ర



దినోత్సవానికి విశిష్టత ఉందన్నారు. జనగణమణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

**రెపరెపలాడిన జాతీయ పతాకం..**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రేపల్లె న్యాయస్థానాల సముదాయం వద్ద న్యాయమూర్తి వెన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, రేపల్లె రూరల్ మండలంలోని పంచాయతీ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, ఆర్టీసీ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్‌ల వద్ద జాతీయ పతాకాల ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. పలువురు వక్తలు రిపబ్లిక్ డే గురించి ప్రసంగించారు.

## మాజీ ఉపప్రధాని జగజ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 26, ప్రభాతవార్త:** దళితుల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో భారతదేశ మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలు సమాజంలోని అణగారిన వర్గాల వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు జగజ్జీవన్‌రామ్ చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో



చిరస్మరణీయమని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు ఉత్తర సంఘంలో మహానాయుడు, భారత మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ కాంశ్య విగ్రహాన్ని నక్కా ఆనందబాబు ఆవిష్కరించారు. జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్, రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, కొల్లూరు మండలం మాజీ ఎంపిపి డాక్టర్ కె. మధుసూదన ప్రసాద్, కె. నాగమల్లేశ్వరరావు, ఎంపిటిసి వి. వెంకటనారాయణ, వి. జగన్నాథరావు, దళితవాడ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 26, ప్రభాతవార్త:**భట్టిప్రోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విధులను నిర్వహిస్తున్న పురం వెంకటేష్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డును సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ భావన ప్రధానం చేశారు. సమయపాలన, అంకిత భావంతో



విధులను నిర్వర్తిస్తున్నందుకు ఉత్తమ ఉద్యోగి అవార్డును అందజేశారు. అవార్డు గ్రహీత వెంకటేష్‌ను ఎంపిడివో ఎస్. వెంకటరమణ, డిప్యూటీ ఎంపిడివో మల్లికార్జునరావు, ఇఓపిఆర్‌డి విజయబాబు, కార్యాలయ సిబ్బంది అభినందించారు. భట్టి ప్రోలు మండలంలోని చింతమోటు గ్రామానికి చెందిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగి శొంఠి పూర్ణచంద్రరావుకు ఉత్తమ సిసి అవార్డును కలెక్టర్ వినోద్‌కుమార్ అందజేయడం పట్ల ఉద్యోగులు అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నిజాంపట్నం, జనవరి 26, ప్రభాతవార్తః గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపట్నం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ



నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓలు, నిజాంపట్నం పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ కందుల తిరుపతిరావు, అడవులదీవిలో ఎస్ఐ బాబూరావులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా పంచాయితీలలో కార్యదర్శులు, కోస్ట్‌గార్డ్ స్టేషన్లో కోస్ట్‌గార్డ్ అధికారి, మెరైన్ పోలీస్‌స్టేషన్లో సిఐ, మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

# బాపట్లలో అంబరాన్ని అంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బాపట్ల, జనవరి26, ప్రభాతవార్త: :** బాపట్లను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులం దరూ కలసి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఎందరో మహనీయుల విరోచిత పోరాటాలు, త్యాగాల ఫలితమే లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఏర్పడిందంటూ స్వతంత్ర సమరయోధుల కుటుంబీకులను కలెక్టర్ సన్మానించారు. స్వాతంత్ర సమరయోధుడు తనయుడు పరుచూరి రామకృష్ణ, స్వాతంత్ర సమరయోధుడు యారం అంకయ్య భార్య యారం అన్నమ్మ, యుద్ధములో అమరవీరులైన భట్టిప్రోలు



కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు పోలీసులు ఘన స్వాగతం పలికారు. జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించి, పోలీసుల నుంచి ఆయన గౌరవ వందన స్వీకరించారు. పుష్పాలతో అలంకరించిన



ప్రత్యేక వాహనంలో ప్రాంగణమంతా పర్యటిస్తూ పోలీసు కవాతును పరిశీలించారు. ప్రజలకు ఆయన అభివాదం చేసి జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగం చేశారు. . మైదానంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో ప్రాంగణం మార్మోగింది. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన కనువిందు చేశాయి. దేశభక్తిని మరింత ఇనుమడింప చేస్తూ విద్యార్థుల చేసిన ప్రదర్శనలు కనువిందు చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన సంస్థలు, వ్యక్తులు, జిల్లా అధికారులు, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందికి బాపట్ల పురస్కారం, ప్రశంసా పత్రాలతో మండలం పల్లెకోన గ్రామానికి చెందిన సైనికుడి తల్లి పురమ మంగమ్మలకు శాలువలు కప్పి, పుష్పమాలలతో కలెక్టర్ ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రత్యేకంగా కనువిందు చేశాయి. విద్యుత్ శాఖ శకటం ప్రథమ బహుమతి పొందగా, వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపి శాఖల శకటం ద్వితీయ బహుమతి, పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థ శకటం తృతీయ బహుమతిని సొంతం చేసుకున్నాయి. అదే విధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఏ, డ్వామా, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రెవిన్యూ, పంచాయితీ, అగ్నిమాపక, మహిళా శిశు సంక్షేమ శాఖల తోపాటు రెడ్ క్రాస్ సంస్థ శకటాలను ప్రదర్శించాయి. సుమారు 300 అడుగుల జాతీయ పతాకంతో ఎన్ సి సి విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు జాతీయతను చాటి చెప్పాయి. నేర పరిశోధనలో పోలీసు జాగిలాలు చేస్తున్న కృషిని కళ్ళకు కట్టేలా నిర్వహించిన ప్రదర్శన అందరిని అబ్బురపరిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ రావు, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య, డి ఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, సిబ్బంది, అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కందుల తిరపతిరావుకు ఉత్తమ ఎస్ఐగా అవార్డు

**నిజాంపట్నం, జనవరి 26, ప్రభాతవార్తః** మండలంలోని ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు రేపల్లె డివిజన్ నుంచి ఉత్తమ ఎస్ఐగా ఎంపికయ్యారు. సోమవారం బాపట్లలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా



కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐను మోపిదేవి హరనాథ్, జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## మహానుభావుల త్యాగ ఫలితమే నేటి స్వతంత్ర భారతావని : గడ్డిపాటి వాసు

**అమర్తలూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎందరో మహానుభావులు త్యాగాల వల్ల మనము నేడు స్వతంత్ర భారతదేశం జీవించగలుగుతున్నామని దాస సాహిత్య ప్రాజెక్ట్ కృష్ణ గుంటూరు జిల్లాల అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం గోవాడ గ్రామంలోని శ్రీ ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి కొత్త మాసు రమణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పొన్నపల్లి సత్యనారాయణ చింతల మురళి కృష్ణ బాజీ, సుధాకర్ ,అంజయ్య ,పలువురు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత విధులపై అవగాహన కలిగి ఉండాలి

**బాపట్ల, జనవరి26, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత విధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి నమస్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీస్ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశాన్ని హిమాలయాలు ఏ విధంగా కాపాడుతున్నాయో ఆ విధంగా రాజ్యాంగం మన హక్కులను కాపాడుతుందన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అందులో కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతల పై ప్రతి ఒక్కరూ తెలుసుకొని పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. భారతదేశం 140 కోట్ల జనాభాతో బలమైన ప్రజాస్వామ్యంతో ముందుకు వెళుతుందని, ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలను స్మరించుకోవాలన్నారు. ప్రభుత్వ సర్వీసులో పనిచేసే వారందరూ రాష్ట్రానికి, దేశానికి, ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. గంగాధర్ గౌడ్, బాపట్ల, రెవెన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రయోజనం
### ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 26, ప్రభాతవార్త:** ప్రజలకు ఆధ్యాత్మిక కార్యక్రమాల వలన ప్రయోజనం ఉంటుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరులో శ్రీ సిద్ది బుద్ధి సమేత శ్రీ సిద్ధి గణపతి స్వామి దేవస్థానం తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే ఆనందబాబు పాల్గొన్నారు. ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోరుతూ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజల మధ్య ఐక్యత పెరిగితే సంక్షేమం నెరవేరుతుందన్నారు. భక్తి



వాతావరణంలో తిరునాళ్ళ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆనందబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో రిపబ్లిక్ డే వేడుకలు

**భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జనగణమణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్. వెంకటరమణ, తహశీల్దార్



ఎం. శ్రీనివాసరావు, భట్టిప్రోలు వాసవీ క్లబ్ అధ్యక్షుడు తూనుగుంట్ల నాగభూషణం, పంచాయతీ ఇఓ బాదావత్ మాంజ నాయక్, సర్పంచ్ రవికిరణ్మయి, టిఎంరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విష్ణుమొలకల కోటేశ్వరమ్మ, ఎస్ఐ ఎం. శివయ్య, ఎంపిపి డి. వి. లలితమల్లేశ్వరరావు, జడ్పీటీసి తిరువీధుల ఉదయభాస్కరి, డిప్యూటీ ఎంపిడివో మల్లికార్జునరావు, ఇవోపిఆర్‌డి విజయబాబు, బి. రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనగాని భగవంతరావు శతజయంతి



రేపల్లె, జనవరి 26, ప్రభాతవార్త:పట్టణంలోని ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి అనగాని భగవంతరావు శత జయంతి కార్యక్రమం జరుగుతుందని ఆయన కుమార్తెలు జయశ్రీ, సీతాదేవిలు సోమవారం తెలిపారు. అనగాని భగవంతరావు జీవిత చరిత్రకు సంబంధించి మాజీ రాష్ట్ర బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పేరం జయశీలరావు గ్రంధాన్ని రచించారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి, అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొంటారని జయశ్రీ, సీతాదేవిలు వివరించారు.

